


## భూకంభకోణంలో బయటపడ్డ మనోహరాబాద్ రెవెన్యూ అధికారులు... 2




బుధవారం19 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:10


# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి



**మెదక్ (ప్రజాజ్యోతి )**

బహుజన నాయకుడు పోరాట యోధుడు బడుగు బలహీన వర్గ అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" అని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతిని పురస్కరించుకొని పసుపులేరు రోడ్డున రేణుక ఎల్లమ్మలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. బీసీ అధికారులు బిసి కుల సంఘాలు ఇతర కుల సంఘాలతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న గౌడ్ మొగల్ సామ్రాజ కోటలను బద్దలు కొట్టి 12 వేల గెరిల్లా సైన్యంతో తన 20 వా ఏటా గోల్కొండ ను ఏలిన తెలంగాణ తొలి వీరుడు పోరాట శక్తిగా మల్చుకొని తెలంగాణ నేతలపై స్వీయ పాలనకు పునాదివేసి అసాధారణ ప్రజా యోధుడుగా మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక సమానతలు దోపిడి వ్యవస్థకు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి ప్రజల ఆత్మగౌరవం కోసం చరితగా తిరుగుబాటు చేసి సామాన్య నాయకుడి నుంచి అధికార వ్యవస్థ ను స్థాపించి ప్రజావీరుడుగా అనిపించుకున్నాడు సర్దార్ పాపన్న చరిత్ర చిరస్థాయిగా నిలిచి పోయింది.

వివరాలు 2లో




### - బొడ్మట్ పల్లి సర్పంచ్

# అవినీతి ఆరోపణలపై వాడి వేడిగా చర్చ

- టేక్మాల్ ఫోటోకు బొడ్మట్ పల్లి లో బిల్లు
- ఇతర గ్రామాల్లో చేసిన పనుల ఫోటోలు పెట్టి బిల్లులు తీసుకున్న సర్పంచ్
- 15రోజుల కింద లేని ఎంబిలు తయారు చేయడం శోచనీయం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 18:**

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామపంచాయతీ లో సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ పై అవినీతి ఆరోపణలు గత కొన్ని రోజులుగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సోమవారం డి ఎల్ పి ఓ యాదయ్య ఆధ్వర్యంలో బొడ్మట్ పల్లి గ్రామ పాలకవర్గం సమక్షంలో పంచాయతీ ఆవరణలో జరిగిన విచారనలో అవినీతి ఆరోపణలపై వార్డు మెంబర్లు వాడి వేడిగా తమ ప్రశ్నలను అడిగారు. టేక్మాల్ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన లైట్లు ఫోటో తీసి వాటిని అప్లోడ్ చేసి 1,42,000 వేల రూపాయలను ఎంబి రికార్డ్ చేయించి బిల్స్ తీసుకున్నారని వార్డ్ మెంబర్లు ఆరోపించారు.

వివరాలు 2లో



# భూకుంభకోణంలో బయటపడ్డ మనోహరాబాద్ రెవెన్యూ అధికారులు....

## - భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని రిజిస్ట్రార్ చేసిన డివిజన్ రెవెన్యూ అధికారులు

## - కోర్టులో స్టేటస్ లో ఉన్నది లాక్ తీసి రిజిస్ట్రర్డ్ చేసిన వైనం

మొదటిపేజీ తరువాయి

మనోహరబాద్, ఆగస్ట్ 18 ఆ ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్ళాకల్ లో పరిధి సర్వే నంబర్ 490, 491, 492, గల భూమి వర్గంటి దశరథ రెడ్డి, అనంత రెడ్డి మరియు కిష్టారెడ్డి దశరెడ్డి పేరు పోర్జరి చేసి పేరున ఉన్న 7 ఎకరాల భూమినీ మహా లక్ష్మి పేరున అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసిన మనోహరబాద్ యంఆర్ఓ. ఆంజనేయులు... మంగళవారం భూమి హక్కుదారు లు ఆఫీస్ ముందు గొడవకు దిగారు. మాకు అన్యాయం జరిగిందనీ బాధితుడు ఒకరు పురుగుల మందు చేతుల్లో పట్టుకొని తాగే ప్రయత్నం చేయగా పక్కనున్న వారు లాగేసారు. కబ్జాల్లో లేని వ్యక్తులకు పట్టా చేయడం వెనుక గతంలో ఉన్న తూప్రాన్ ఆర్ డి ఓ హస్తం ఉన్నదని భాదితులు నిలదీశారు. కోర్టులో ఉన్న దాన్ని లాక్ తీసిన ఆర్ డి ఓ రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపిస్తున్నారు. ఇంతతంతు జరిగిన సమాధానం ఇవ్వని ఎం ఆర్ ఓ.. భారీ మొత్తం లో కుంభకోణం జరిగినట్లు భాదితులు ఆరోపించారు. మా పరిస్తులు ఇలా ఉంటే సాధారణ సాధారణ వ్యక్తులు పరిస్థితి ఎలా అని నిలదీసిన భాదితులు..

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి

మొదటిపేజీ తరువాయి



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, స్నేహితులు చాకలి సర్వనా మంగలి మాసన్న కుమ్మరి గోవిందు జక్కుల పేరు మాల్ వివిధ సామాజిక వర్గాలకు వారితో అనుచరాల గణాన్ని ఏర్పాటు చేసుకొని చారిత్రక విజయాలను సాధించి గోల్కొండ ను ఏలిన తెలంగాణ చత్రపతిగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్ బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి గంగా కిషన్ ఎక్సైజ్ సూపర్నిండెడ్ నరసింహారెడ్డి బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, బీసీ కుల సంఘ ప్రతినిధులు దామోదర్ గౌడ్ జనార్దన్ గౌడ్ గడ్డమీది కృష్ణ గౌడ్ ఇతర కుల సంఘాలు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిబ్బంది గుడి అధ్యక్షులు విద్యాధర్ గౌడ్ పాల్గొన్నారు

# బొడ్మట్ పల్లి సర్పంచ్ అవినీతి ఆరోపణలపై వాడి వేడిగా చర్చ

మొదటిపేజీ తరువాయి



అంతేకాకుండా ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న మొరికి బిల్లు తీసుకున్నట్లుగా వార్డు మెంబర్లు ఆరోపించారు. తాహసిల్దార్ కార్యాలయంలో పెట్టిన విద్యుత్ బల్బులకు బోడ్మట్ పల్లిలో బిల్లు చేసుకోవడం , దీన్ని అధికారులు ఎంబి చేయడం శోచనీయంగా మారింది. పలు రకాల పనులకు ఇతర గ్రామాల్లోని పాత ఫోటోలు పెడుతూ బిల్లులు తీసుకున్నట్టుగా సంబంధించిన వివరాలను డీఎల్పిఓ కు వార్డ్ మెంబర్లు అందజేశారు. చాలా పనులకు తక్కువ పని ఎక్కువ రూపాయలను విత్ డ్రా చేశారని వార్డు నెంబర్లు డి ఎల్ పి ఓ ముందు ఆరోపించారు. తను తప్పు చేయలేదంటూ తన మద్దతుదారులతో అధికారుల ముందు సర్పంచ్ మాట్లాడించడం హాస్యాస్పదం గా మారింది. విచారణపై డిఎల్పిఓ యాదయ్యను వివరణ కోరగా.. ఈ లెక్కలకు సంబంధించిన రికార్డులను సీజ్ చేయడం జరిగింది. రికార్డులను పూర్తిగా పరిశీలించి రిపోర్ట్ తయారుచేసి నా పై అధికారీ డిపిఓ కు అందజేస్తానని వారు తెలిపారు. ఈ విచారణలో టేక్మాల్ ఎంపీఓ రియాజుద్దీన్ పంచాయతీ సెక్రటరీ రాందాస్ గ్రామ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం

మెదక్ (ప్రజాజ్యోతి )

రామాయంపేట మండలం సుతార్‌పల్లి గ్రామానికి చెందిన పూన్న భూదయ్య అకాల మరణం పట్ల మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, స్థానిక నాయకుల ద్వారా తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఏసు, స్వామి, సిద్ధరాములు, స్వామి, ఈశ్వర్, సత్తయ్య, స్వామి, రవి, అంజయ్య, రవి, శంకర్ కార్యకర్తలు ఇతరులు మరియు కార్యకర్తలు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

మెదక్ (ప్రజా జ్యోతి )

రామయంపేట్ పట్టణానికి చెందిన నాలుగో వార్డ్ లోని దాకి లక్ష్మీ మరణించారు ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో సైదాపూర్ ఉప సర్పంచ్ కిషన్ నాయక్ మృతి

కొండాపూర్ ప్రజా జ్యోతి



మండల పరిధిలోని సైదాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కిషన్ నాయక్ గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు సమాచారం.కిషన్ నాయక్ మృతి విషయం తెలియడంతో సైదాపూర్ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.కిషన్ నాయక్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామానికి సేవలందించిన ఆయన ఆకస్మిక మృతి తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని పలువురు పేర్కొన్నారు.

# శివ్వంపేట మండల వ్యాప్తంగా ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 18:

బహుజనుల ముద్దుబిడ్డ,వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శివ్వంపేట మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో గౌడ కులస్తులు,యువకులు,నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని పలువురు కొనియాడారు."పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్ల తప్ప"అనే స్ఫూర్తితో పాపన్న గౌడ్ ముందుకు సాగారని,ఆయన ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.పాపన్న గౌడ్ జీవిత చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో విస్తృతంగా పొందుపరిచి విద్యార్థులకు ఆయన చరిత్రను పరిచయం చేయాలని పలువురు కోరారు.యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు.అలాగే గ్రామ గ్రామాన ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.శివ్వంపేట మండల కేంద్రంలో పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పాల్గొని పాపన్న గౌడ్ ధైర్యసాహసాలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,ముంతూరి రమేష్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, హరి శంకర్ గౌడ్,కొడకంచి నరసింహ గౌడ్,ఈసారిపు శ్రీనివాస్ గౌడ్,కొడకంచి రవీందర్ గౌడ్,బాసంపల్లి సుదర్శన్ గౌడ్,పత్రాల రాజు గౌడ్,ఈసారిపు రాజు గౌడ్,నటరాజ్ గౌడ్,కొడకంచి గణేష్ గౌడ్,బాసంపల్లి నరసింహ గౌడ్,మణికంఠ గౌడ్,అరుణ్ గౌడ్, తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాపన్న జయంతి ఉత్సవాలను విస్మరించిన కమిషనర్

### - అధికారికంగా నిర్వహించాల్సిన వేడుకలకు దూరం

### - కమిషనర్ తీరుపై గౌడ సంఘం నేతల ఆగ్రహం

జిన్నారం(ప్రజాజ్యోతి)

జిన్నారం మున్సిపాలిటీ కమిషనర్ నరేందర్ రెడ్డి వ్యవహారశైలి విమర్శలకు దారితీస్తోంది. మంగళవారం అధికారికంగా నిర్వహించాల్సిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించకపోవడంపై గౌడ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన మున్సిపల్ అధికారులు ముఖ్యమైన జయంతి కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**సోమవారం కమిషనర్‌ను నిలదీసిన కౌన్సిలర్లు**

మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి తీరుపై సోమవారం స్థానిక కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. మున్సిపాలిటీలో అధికారుల వ్యవహారశైలి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై కౌన్సిలర్లు కమిషనర్‌ను నిలదీశారు. ఈ నేపథ్యంలోనే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వంటి ప్రముఖ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించకపోవడంపై గౌడ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయం కోసం పోరాటానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి జయంతిని అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై ఉందన్నారు.

**తీరు మార్చుకోకపోతే పోరాటం**





కమిషనర్ నరేందర్ రెడ్డి తన వ్యవహారశైలిని మార్చుకోవాలని గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ పరిపాలన కొనసాగించాలని సూచించారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.కమిషనర్ తీరు మారకపోతే భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గౌడ సంఘం నాయకులు హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మున్సిపల్ పాలనను పారదర్శకంగా కొనసాగించాలని వారు కోరారు.

# టీబీ రహిత మనూర్ కోసం ప్రత్యేక చర్యలు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 18:**

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మనూర్ మండలాన్ని టీబీ రహిత మండలంగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వైద్యాధికారి డాక్టర్ స్టాలిన్ తెలిపారు. మంగళవారం మనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్మూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ.. మనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో టీబీ అనుమానితులను గుర్తించి, సకాలంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మనూర్ గ్రామంలో ప్రత్యేక ఎక్స్‌రే క్యాంప్ నిర్వహించి టీబీ అనుమానిత లక్షణాలు ఉన్న 45 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా, అనుమానం ఉన్నవారు వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచన మేరకు పూర్తి స్థాయిలో చికిత్స తీసుకుంటే వ్యాధి నుంచి పూర్తిగా కోలుకోవచ్చని ఆయన తెలిపారు. గ్రామాల్లో టీబీ కేసులను నివారించడంతో పాటు ప్రజల్లో క్షయవ్యాధిపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధారెడ్డి, టీబీ సూపర్‌వైజర్ ప్రకాశ్, ఎంఎల్‌హెచ్‌పీలు శ్రావణి, అరుణ, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, పీహెచ్‌ఎన్ అనుకరుణ, ఆశా కార్యకర్తలు అనిత, సుజాత, మరోనిబాయి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 18:**

నగల్గిద్ద మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సబ్‌కలెక్టర్ ఉమా హారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, గ్రామ సర్పంచులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపన్న జయంతి ఉత్సవాలు

**గుమ్మడిదల(ప్రజాజ్యోతి)**

గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన పాపన్న ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాపన్న గౌడ్ సేవలు, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులర్పించారు.



# విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన గౌడ సంఘం నాయకులు

**పేట నెంబర్ 1. సొసైటీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్.**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

సదాశివపేట నెంబర్ 1.సొసైటీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదు ట్యాంక్ బండ్ వద్ద జరగనున్న శ్రీశ్రీశ్రీ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కారానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరానికి సదాశివపేట మరియు చుట్టుప్రక్కల గ్రామాల గౌడ సంఘానికి చెందిన నాయకులు వెళ్లడం జరుగుతుందని, పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేయడం పట్ల గౌడ సంఘానికి అతి పెద్ద పండగ లాంటిది అన్నారు. బహుజన రాజాధికారానికై పోరాటం చేసిన యోధుడు, భూస్వాముల ఆగడాలను ఎదిరించిన వీరుడు, మొగల్ ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడని, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషిచేసిన కృషివలుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట నెంబర్ వన్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ద నరసింహులు గౌడ్, సభ్యులు శంకరపల్లి శ్రీనివాస్ గౌడ్, మద్దికుంట మల్లేశం గౌడ్, కొవ్వూరి భూపాల్ గౌడ్, నల్ల కాశి గౌడ్, అనంతసాగర్ సొసైటీ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, సభ్యులు భూపాల్ గౌడ్, లచ్చ గౌడ్, శంకరయ్య గౌడ్, కృష్ణ గౌడ్, రాజమౌళి గౌడ్, కంబాలపల్లి సొసైటీ అధ్యక్షులు అశోక్ గౌడ్, సభ్యులు ప్రభు గౌడ్ విగ్రహావిష్కరానికి భారీ సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు తరలి వెళ్లారు.



# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి
- సెప్టెంబర్‌లో పోచారం, లక్డరం సబ్‌స్టేషన్ లు ప్రారంభం
- రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష
- పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్, వీధిదీపాలకు అత్యంత ప్రాధాన్యత
- క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**

అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావు లేదని.. నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమని.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిర్ణీత సమయంలో పూర్తి చేయవలసిన గురుతర బాధ్యత తమపై ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, విద్యుత్, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల అధికారులతో విస్తృతంగా సమీక్షించారు.ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో సుమారు రూ.75 కోట్లతో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రతి పనికి నిర్దేశిత గడువు నిర్ణయించుకొని, ఆ గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

## పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై కొరడా

టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజల కోసం మంజూరైన నిధులు కార్యాలయాల ఫైళ్లలో ఉండటానికి కాదు.. ప్రజలకు ఉపయోగపడే పనులుగా మారాలి” అని అన్నారు.పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వారి స్థానంలో కొత్త కాంట్రాక్టర్లను ఎంపిక చేసి పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

## క్షేత్రస్థాయిలోనే అసలైన సమస్యలు తెలుస్తాయి

అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను స్వయంగా గుర్తించినప్పుడే వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించగలమని అన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

అమీన్ పూర్ పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలో పారిశుధ్య పరిస్థితులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త సేకరణ, తరలింపులో సంబంధిత రాంకీ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.
వర్షాకాలంలో చెత్త పేరుకుపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చెత్త సేకరణలో ఒక్క కాలనీ కూడా నిర్లక్ష్యానికి గురికాకూడదని, రాంకీ సంస్థ పనితీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది, డిప్యూటీ కమిషనర్ ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కాలనీలో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు.

## ప్రతి వీధిలో వీధి దీపం వెలగాల్సిందే

నూతన కాలనీలు, బస్తీల్లో వీధిదీపాల సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు.

## కొత్త కాలనీలకు మౌలిక వసతులు

ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల్లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు.మంచినీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, యూజీడీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో చెరువుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కమిషనర్ వెంకట కిషన్‌ను ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం





పటాన్ చెరు మండలంలోని మూడు గ్రామాలు, గుమ్మడిదల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవోలను ఆదేశించారు.ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమం రూపొందించాలని, నిధుల కొరత ఏర్పడితే సీఎస్ఆర్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## సెప్టెంబర్‌లో సబ్‌స్టేషన్ ప్రారంభం

పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం, లకడారం ప్రాంతాల్లో నిర్మించిన నూతన సబ్‌స్టేషన్లను సెప్టెంబర్‌లో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో లో–వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావును ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, అదనపు సబ్‌స్టేషన్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

## క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలకు నిధులు

పటాన్ చెరు అమీన్ పూర్, సర్కిళ్ల పరిధిలో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు.

## పింఛన్ ల ప్రజలకు అవగాహన కల్పించాలి

చేయూత పింఛన్లకు సంబంధించిన అంశాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్.. మంచినీరు.. పరిశుభ్రత.. ప్రజలకు అత్యవసరమైన ఈ మూడు అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ లు జనార్ధన్, కుమార్ గౌడ్, ప్రమీల, సుష్మ, సుమలత, డిప్యూటీ కమిషనర్ లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డీఈ బాల గోపాల్, ఎంపీడీవోలు యాదగిరి, ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డీఈలు కృష్ణవేణి, సురేష్, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా సర్వసభ్య సమావేశం.

## - అదిలాబాద్ గ్రామ సర్పంచ్ లక్ష్మి భర్త రత్నయ్య సమావేశంలో సమస్యల పెత్తనం.

## - మహిళా సర్పంచుల భర్త సమావేశానికి ఆహ్వానం ఎలా?

## - డిప్యూటీ సీఈవో ,ఎంపీడీవో నిర్లక్ష్యమేనా?

## - ఇందిరమ్మ ఇళ్లపై సర్పంచుల అసహనం.. విద్యుత్ అధికారుల తీరుపై ఫైర్








**కొండాపూర్ ప్రజా జ్యోతి**

డిప్యూటీ సీఈవో ఆర్. గీత, తహసీల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీ అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. సమావేశానికి సంబంధిత అధికారులు సమయపాలన పాటించకుండా ఆలస్యంగా హాజరు కావడంపై సర్పంచులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి అధికారులు సమయానికి హాజరు కావాలని డిమాండ్ చేశారు.

### ఇందిరమ్మ ఇళ్లపై సర్పంచుల అసహనం

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అంశంపై సర్పంచులు అధికారులను నిలదీశారు. ఇళ్లకు సంబంధించిన వివరాలను గ్రామ సర్పంచులకు తెలియజేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచులుగా బాధ్యతలు చేపట్టి సుమారు 9 నెలలు కావస్తున్నా తమ గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల మంజూరు ప్రక్రియపై తమకు స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం తమను ప్రశ్నిస్తున్నారని, అధికారుల నుంచి సరైన సమాచారం లేక ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని డిమాండ్ చేశారు.

### సర్పంచ్ భర్త జోక్యంపై అసంతృప్తి

సమావేశంలో అదిలాబాద్ గ్రామ సర్పంచ్ లక్ష్మి భర్త రత్నయ్య ప్రజా సమస్యలపై జోక్యం చేసుకోవడంపై కూడా పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎన్నికైన ప్రజాప్రతినిధులే ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించి పరిష్కారాలు కోరాలని, ఇతరుల జోక్యం సరికాదని పలువురు అభిప్రాయపడ్డారు.

### విద్యుత్ అధికారుల తీరుపై సర్పంచుల ఆగ్రహం

విద్యుత్ సమస్యలపై కూడా సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు సకాలంలో స్పందించడం లేదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచులకు సమాచారం ఇవ్వకుండానే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి డబ్బులు ఇస్తేనే అధికారులు స్పందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని సమావేశంలో ప్రస్తావించారు. దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం.. తాసిల్దార్ అశోక్

ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచులు కోరారు. అధికారుల సమయపాలన, ఇందిరమ్మ ఇళ్లపై సమాచారం, సర్పంచ్ భర్త జోక్యం, విద్యుత్ సమస్యలపై ఆరోపణలతో సమావేశం వాడివేడిగా సాగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామిరెడ్డి, ఆత్మ కమిటీ ప్రభు,మండల విద్యాధికారి దశరథ్, మండల వైద్యాధికారి, హౌసింగ్ ఏఈ రాజేశ్వరి, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లు , వ్యవసాయ శాఖ ఏఈఓ రవి, పంచాయతీ కార్యదర్శులు ,గ్రామ సర్పంచులు,

## సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద నరేంద్ర మోదీ, ఎంపీ రఘునందన్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని మంజూరు చేయించినందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చిత్రపటాలకు బీజేపీ శ్రేణులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించాయి. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల సుదీర్ఘ ఆకాంక్షను నెరవేర్చిన ఎంపీ రఘునందన్‌రావుకు ఈ సందర్భంగా జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ ముదిరాజ్ మాట్లాడుతూ... సంగారెడ్డి ప్రజలకు అందుబాటులోకి రానున్న పాస్‌పోర్ట్ సేవా కేంద్రంతో పాటు ఆధునిక పార్సల్ యూనిట్‌ను మంజూరు చేయడం అత్యంత హర్షణీయమన్నారు. ఎంపీ రఘునందన్‌రావు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా, త్వరలోనే ఇక్కడ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ కౌంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు ఎంపీ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయికోటి రమేష్, జిల్లా కార్యదర్శులు రవిశంకర్, నాగరాజు, పట్టణ అధ్యక్షుడు వాసు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశ్వంత్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుభాష్ జాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనాథ్, కొర్పోల్ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డిలతో పాటు బీజేపీ నాయకులు గురునాథ్, మోహన్, సాయి, ప్రభుగౌడ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### - బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం.....

### - అడిషనల్ కలెక్టర్ పాండు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఆగస్టు 18:-**

–సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ పాండు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల కోసం ధైర్యంగా నిలబడిన ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని  పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

### - కార్మికులపై సర్పంచుల వేధింపులు ఆపాలి

**కొండాపూర్ ప్రజా జ్యోతి**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ అనుబంధ గ్రామపంచాయతీ కార్మికుల కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు బాబురావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం కలిగించే జీవో నం.51లోని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులకు ప్రతినెల సబ్బులు, నూనె, బెల్లం, బ్లౌజులు తదితర సరుకులు అందించాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వం పంచాయతీలకు బడ్జెట్ కేటాయిస్తున్నా కొంతమంది సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీల్లో కార్మికులను బెదిరిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, దీనిపై ఎంపీడీవో స్పందించి కార్మికులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన కాకుండా గ్రామాల్లోని అవసరాలను బట్టి పంచాయతీ కార్మికులను నియమించాలని, అదనపు పనులకు అదనపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ప్రభుత్వం గుర్తింపు కార్డు వెంటనే మంజూరు చేయాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పంచాయతీ కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకయ్య, అధ్యక్షులు సంజీవులు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మన్నె రాజు, సహాయ కార్యదర్శి గోపాల్, కిషన్, నాయకులు సుశీల, కవిత, సత్యమ్మ, బుచ్చయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్..

## - అక్రమ నీటి తరలింపు వాస్తవమే!
## - కన్సాన్‌పల్లి పెద్ద చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు
## - అనుమతులు లేకుండా కాలువ తవ్వడం నిబంధనలకు విరుద్ధం
## - అధికారులు వస్తున్నారని తెలిసే మోటార్లు తొలగింపు.. పలు అనుమానాలు
## - పై అధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటాం: డీఈ రవిమోహన్











**అందోల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):**

కన్సాన్‌పల్లి పెద్ద చెరువు నుంచి ప్రైవేటు చేపల చెరువులకు అనుమతులు లేకుండా నీటిని తరలిస్తున్నారంటూ ప్రజాజ్యోతి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనం ఇరిగేషన్ శాఖలో చలనం రేపింది. కథనంపై స్పందించిన ఇరిగేషన్ డీఈ రవిమోహన్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. పెద్ద చెరువు నుంచి ప్రైవేటు చేపల చెరువుల వరకు తవ్విన భారీ కాలువను పరిశీలించిన అధికారులు.. అనుమతులు లేకుండా చెరువులో కాలువ తవ్వి నీటిని తరలించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.

### మోటార్లు ఎక్కడ?

చెరువు నుంచి నీటిని తోడేందుకు ఏర్పాటు చేసిన భారీ మోటార్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు రానున్న విషయం నిర్వాహకులకు ముందుగానే తెలియడంతో, అధికారులు వచ్చేలోపే మోటార్లను తొలగించినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో మోటార్లను హడావుడిగా ఎందుకు తొలగించారు? అధికారులు వస్తున్న సమాచారం నిర్వాహకులకు ఎలా తెలిసింది? అక్రమ నీటి తరలింపునకు సంబంధించిన ఆనవాళ్లను తొలగించే ప్రయత్నం జరిగిందా? అనే అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. అయితే అధికారులు పరిశీలనకు వచ్చిన సమయంలో మోటార్లు అక్కడ లేకపోవడంతో ఈ అంశంపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


ప్రజాజ్యోతి

అనుమతులు లేకుండానే చెరువు నీటికి ఎసరు?

### డీఈ రవిమోహన్ ఏమన్నారంటే..

ఈ వ్యవహారంపై ఇరిగేషన్ డీఈ రవిమోహన్ మాట్లాడుతూ.. కన్సాన్‌పల్లి పెద్ద చెరువు నుంచి ప్రైవేటు చేపల చెరువులకు నీటిని తరలించేందుకు కాలువ తవ్విన విషయం క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించామని తెలిపారు. అనుమతులు లేకుండా చెరువులో కాలువలు నిర్మించి నీటిని తరలించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. సంబంధిత చేపల చెరువు యజమాని వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని, పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమంగా తవ్విన కాలువను త్వరలోనే పూడ్చివేయించే చర్యలు చేపడతామని తెలిపారు.

### అధికారుల ఎదుట గ్రామస్థుల ఆవేదన

ఇరిగేషన్ అధికారులు చెరువు వద్దకు చేరుకున్న విషయం తెలుసుకున్న కన్సాన్‌పల్లి, పెద్దాపూర్ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పెద్ద చెరువులో ఇప్పటికే నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటిని కూడా ప్రైవేటు చేపల చెరువులకు తరలించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నీటిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువులోని నీరు గ్రామ అవసరాలకు, పశువుల తాగునీటికి, వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడాల్సి ఉండగా.. ప్రైవేటు ప్రయోజనాల కోసం తరలించడాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

### పై అధికారుల ఆదేశాలపై ఉత్కంఠ

ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనతో అక్రమ నీటి తరలింపు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కాలువ తవ్వకానికి ఎలాంటి అనుమతులు ఉన్నాయా? లేకుంటే ఎంతకాలంగా నీటిని తరలిస్తున్నారు? భారీ మోటార్లతో ఎంత పరిమాణంలో నీటిని తోడారు? మోటార్లను అధికారులు రాకముందే ఎందుకు తొలగించారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.

### ప్రజా సమస్యపై స్పందించిన ప్రజాజ్యోతి

కన్సాన్‌పల్లి పెద్ద చెరువు నుంచి అక్రమంగా నీటిని తరలిస్తున్నారంటూ గ్రామస్థుల ఆందోళనను ప్రజాజ్యోతి ప్రత్యేకంగా ప్రచురించడంతో ఇరిగేషన్ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ చెరువుల పరిరక్షణ, ప్రజల నీటి హక్కుల కోసం ప్రజాజ్యోతి కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. ఇప్పుడు ఉన్నతాధికారులకు సమర్పించే నివేదికలో ఏమి పేర్కొంటారు? ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

# సంగారెడ్డిలో జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం కేసుల త్వరిత పరిష్కారానికి పిలుపు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి






సంగారెడ్డి జిల్లాలో వచ్చే నెల 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీసు శాఖ సంయుక్తంగా సమన్వయ సమావేశాన్ని నిర్వహించాయి. జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవానీ చంద్ర అధ్యక్షత వహించారు.
సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనివల్ల కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా ఇరుపక్షాల మధ్య మైత్రి వాతావరణం నెలకొంటుందని స్పష్టం చేశారు.

**ప్రధాన ఆదేశాలు & సూచనలు:**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాజీ పడదగిన కేసులను తక్షణమే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. చెక్ బౌన్స్, మోటారు వాహన ప్రమాద పరిహారం, కుటుంబ వివాదాలు, సివిల్ కేసులు మరియు రాజీ పడదగిన క్రిమినల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీసు అధికారులు తమ పరిధిలోని కక్షిదారులతో మాట్లాడి, లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు. "రాజీ మార్గమే ఉత్తమ మార్గం" అనే సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్లేలా న్యాయశాఖ, పోలీసు శాఖ కలిసి విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమా, అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు ధనలక్ష్మి, దుర్గారాణి, అమిని జాజియాన్, డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణతో పాటు పలువురు పోలీసు, న్యాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పెండింగ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# కరెంట్ కోసం రోడ్డెక్కిన రైతన్నలు.. పంటలపై విద్యుత్ కోతల ప్రభావం

అందోల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):

విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో పంటలు ఎండి పోతున్నాయంటూ అందోల్ మండలంలోని రైతులు ఆందోళనకు దిగారు. అన్నాసాగర్ 11 కేవీ సబ్‌స్టేషన్ వద్ద జోగిపేట, మాసానిపల్లి గ్రామాలకు చెందిన రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. 24 గంటల ఉచిత విద్యుత్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. విద్యుత్ సరఫరాలో తరచూ కోతలు, ట్రిప్పింగ్ కారణంగా సాగునీరు అందక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సమయాలపై స్పష్టత లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రివేళల్లో విద్యుత్ ఇవ్వడం వల్ల పొలాల్లోకి వెళ్లేందుకు పాములు, తేళ్ల భయం వెంటాడుతోందన్నారు. అనంతరం సబ్‌స్టేషన్‌లోకి వెళ్లిన రైతులు విద్యుత్ అధికారులు, సిబ్బందిని నిలదీశారు. సమస్యను తక్షణమే పరిష్కరించి నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



# ఘనంగా టీ వై జె ఎఫ్ ప్రభాకర్ జన్మదిన వేడుకలు

జహీరాబాద్,ఆగస్టు18(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజక వర్గంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తనయుడు ప్రభాకర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ తెలంగాణ యువ జర్నలిస్టుల ఫౌండేషన్ టి వై జె ఎఫ్ (టీజీఎఫ్) అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించు కుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి పండ్లు అందజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినంద నీయమని పలువురు పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా జర్నలిస్టులు ప్రజలకు మరింత చేరువ కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా సాధన సమితి రైతు సంఘం చైర్మన్ చిట్టెంపల్లి బాలరాజ్, అడ్వకేట్ మాణిక్ పటేల్, టివైజెఎఫ్ జహీరాబాద్ నియోజక వర్గం ప్రెసిడెంట్ జానారెడ్డి మరియు మరియు జహీరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, వైస్ ప్రెసిడెంట్ వీరేశం, జర్నలిస్టుల బృందం పాల్గొన్నారు. సందర్భంగా ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సామూహిక వివాహాల కోసం అమ్మాయిల తల్లిదండ్రులకు బట్టల పంపిణీ

## - చార్మన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముహమ్మద్ యూనస్

జహీరాబాద్, ఆగస్టు18 (ప్రజా జ్యోతిన్యూస్)

మిలాద్ - ఉన్-నబీ సందర్భంగా, జహీరాబాద్ లో అర్హులైన అమ్మాయిల సామూహిక వివాహాలునిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా, మున్సిపాలిటీ చైర్మన్ ముహమ్మద్ యూనస్, మున్సిపాలిటీ కౌన్సిలర్ ముహమ్మద్ నిజాము ద్దీన్ గోరే మియాన్ సికందర్, మైనారిటీ బి.ఎ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు జియావు ద్దీన్ ఖాజీ, ఈద్గా ఖతీబ్ ఇమామ్ చేతుల మీదుగా వధువుల తల్లిదండ్రులకు పెళ్లి బట్టల పంపిణీ జరిగింది. ఈద్గా ఖతీబ్ ఇమామ్ సయ్యద్ జియావుద్దీన్ ఖాజీ ప్రార్థనలతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మైనారిటీ పార్టీ అధ్యక్షుడు గోరే మియాన్ సికందర్ మాట్లాడుతూ, ఇస్లాంలో ఇతరులకు సహాయం చేయడం గొప్ప ఆశీర్వాదమని అన్నారు. ముస్లిం సమాజంలో న్యూనతా భావాన్ని తొలగించడమే జాతి మరియు దేశం యొక్క మొదటి లక్ష్యమని ఆయన తెలిపారు. గత 14 సంవత్సరాలుగా, ఈద్-ఉల్-మిలాద్-ఉన్-నబీ పవిత్ర దినాన అర్హులైన అరుదైన బాలికలకు సామూహిక వివాహాలు నిర్వ హిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా, ఆగస్టు 26, బుధవారం నాడు, ఉదయం 9 గంటలకు ఈద్గా మైదాన్‌లో అర్హులైన బాలికల వివాహాలు ఏర్పాటు చేశారు. కమిటీ చేపట్టిన ఈ ప్రశంసనీయమైన కార్యక్రమాన్ని మున్సిపాలిటీ చైర్మన్ ముహమ్మద్ యూనస్, మున్సిపాలిటీ కౌన్సిలర్ ముహమ్మద్ నిజాముద్దీన్ అభినందించారు. సందర్భంగా కమిటీ బాధ్యతాయుత సభ్యులు, మైనారిటీ కమిటీ అధ్యక్షుడు అల్హాజ్ గురీ మియాన్ సికందర్, వివాహ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ముహమ్మద్ అజహర్ రఫీక్ అన్సారీ, ముహమ్మద్ మొయిన్ ముహమ్మద్ వసీం, ముహమ్మద్ అలీ, మున్సిపాలిటీ మాజీ ప్రతినిధి కౌన్సిలర్ షేక్ నాసిర్ గౌసుద్దీన్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.



# పంటలను కాపాడేందుకు పెద్దచెరువు నీటిని విడుదల చేయాలి

## -సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ర్యాకల్ గ్రామ రైతులు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 18:**

నీరు లేక పంటలు ఎండిపోతున్నందున ర్యాకల్ గ్రామంలోని పెద్దచెరువు నుంచి సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ గ్రామ రైతులు మంగళవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్. ఉమాహారతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ర్యాకల్ గ్రామంలోని పెద్దచెరువు కింద వందల ఎకరాల్లో వరి పంట సాగు చేశామని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. చెరువు నీటిని విడుదల చేయాలని లస్కర్ మొగులయ్యను కోరగా, ఇరిగేషన్ అధికారులను సంప్రదించాలని, వారు సూచిస్తేనే నీటిని విడుదల చేస్తానని చెప్పినట్లు రైతులు తెలిపారు. అనంతరం మండల ఇరిగేషన్ ఏఈ నాగరాజును సంప్రదించగా, ఎల్‌ఈనో ప్రభావం కారణంగా ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని కాపాడాలని, పంటలకు నీటిని విడుదల చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నట్లు తెలిపారని



పేర్కొన్నారు. దీంతో సమస్యను సబ్ కలెక్టర్ ఎన్. ఉమాహారతి దృష్టికి తీసుకెళ్లి, చెరువు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. రైతుల వినతిపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాకల్ గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పించిన

## - డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా సంగారెడ్డి పట్టణం లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. గౌడ సంఘం నాయకులు నిర్మలా జగ్గారెడ్డి ని శాలువా తో సత్కరించారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్రను, పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ , మున్సిప ల్ చైర్మెన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కూన సంతోష్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా మోట్లకుంట సంగమేశ్వర్ జన్మదిన వేడుకలు

**రాయికోడ్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):**

మండలానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ యువ నాయకుడు,డైనమిక్ నాయకుడిగా గుర్తింపు పొందిన మోట్లకుంట సంగమేశ్వర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు,యువకులు,స్నేహితులు సంగమేశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయనకు శాలువాలతో సన్మానించి,ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. యువతకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.



# వెంచర్లు కోట్లు.. గ్రామాభివృద్ధి శూన్యం!

## - ఐదేళ్ల ప్రజాప్రతినిధుల పాలన..

## రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలన..

## అయినా మునిదేవునిపల్లికి ఒరిగిందేమిటి?

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామం అభివృద్ధిపై తీవ్ర చర్చ మొదలైంది. ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధుల పాలన కొనసాగినప్పటికీ, అనంతరం రెండేళ్లుగా ప్రత్యేక ప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణలో పాలన సాగుతున్నా గ్రామంలో ఆశించిన స్థాయిలో మౌలిక వసతులు కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామం చుట్టూ కోట్లాది రూపాయల విలువైన రియల్ ఎస్టేట్ వెంచర్లు విస్తరిస్తున్నాయి. భారీగా భూముల క్రయవిక్రయాలు జరుగుతున్న ప్రాంతంగా మునిదేవునిపల్లి మారుతున్నప్పటికీ, ఆ స్థాయిలో గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్, పరిశ్రమలు వంటి వాణిజ్య కార్యకలాపాలు అధికంగా ఉన్న పంచాయతీలపై గతంలోనూ వార్తలు వెలువడ్డాయి. వెంచర్ల ద్వారా వచ్చే ఆదాయం.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం.. గ్రామపంచాయతీకి సమకూరే వనరులు ఇవన్నీ ఉన్నప్పటికీ గ్రామాభివృద్ధి ఎందుకు కనిపించడం లేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల పరిస్థితిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**అభివృద్ధి నిధులు ఎక్కడికి?**

గ్రామానికి వివిధ మార్గాల ద్వారా సమకూరుతున్న నిధులు, పంచాయతీ ఆదాయం, అభివృద్ధి పథకాల నిధులు ఏ విధంగా ఖర్చు చేశారు? గత ఐదేళ్లలో ఎన్ని పనులు మంజూరయ్యాయి? ఎన్ని పూర్తయ్యాయి? ప్రస్తుతం గ్రామపంచాయతీ వద్ద ఎంత నిధి ఉంది? వెంచర్లకు సంబంధించిన అనుమతులు, పన్నులు, ఇతర రుసుముల రూపంలో ఎంత ఆదాయం సమకూరింది? అనే అంశాలపై గ్రామస్తులకు పూర్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. మునిదేవునిపల్లి గ్రామంలో అసైన్మెంట్ భూములకు సంబంధించిన అంశం కూడా గతంలో వార్తల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో గ్రామ భూములు, వెంచర్ల అభివృద్ధి, ప్రభుత్వ ఆదాయం, గ్రామపంచాయతీకి వచ్చే నిధులు తదితర అంశాలపై పారదర్శకత అవసరమని స్థానికులు అంటున్నారు.

**వెంచర్లు వస్తున్నాయి.. భూముల ధరలు పెరుగుతున్నాయి..**

కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి.. మరి గ్రామానికి అభివృద్ధి మాత్రం ఎందుకు రావడం లేదు?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

ప్రస్తుత పాలకులు, అధికారులు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసి మునిదేవునిపల్లిని మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల ప్రశ్న ఒక్కటే..**

"వెంచర్ల ఆదాయం కోట్లలో ఉంటే.. గ్రామాభివృద్ధి మాత్రం శూన్యంగా ఎందుకు ఉంది?"